www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

## అనుబంధ సంచిక

శుక్రవారం, 2 ఆగస్టు 2024 పేజీలు : 4



## షెడ్యూల్డ్ తెగల ప్రజల సమస్యలు

# త్వరగా పరిష్కరించాలి

- ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అందించాలి
- జిల్లాలో ఎస్సీ,ఎస్టీలు ఎదుర్కొంటున్న భూ సమస్యలు పరిష్కరించాలి
- షెడ్యూల్డ్ తెగల సమస్యలపై అధికారులు దృష్టి పెట్టాలి
- జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్

**మహబూబాబాద్/గార్ల / అక్షరం న్యూస్:** షెడ్యూల్డ్ తెగల ప్రజల కు సంబంధించిన సమస్యలపై అధికారులు దృష్టి పెట్టి సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చేయాలని జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో జాతీయ ఎస్టి. కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్, ఎస్టి కమిషన్ సెక్రెటరీ, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎం డేవిడ్, అధికారులతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ ఎస్.టి. కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ, జిల్లాలో షెడ్యూల్డ్ తెగల హక్కుల పరిరక్షణకై అధికారులు కృషి చేయాలని, ప్రభుత్వం కల్పించే పలు సంక్షేమ పథకాలు సక్రమంగా అందాలని, సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా రూపొందించిన ప్రణాళికలను షెడ్యుల్డ్ తెగల వారికి అందేవిధంగా చూడాలని అన్నారు. ఈ కమిషన్‌కు ఏదైనా కేసును విచారించే విషయంలో సివిల్ కోర్టుకు ఉండే అధికారాలు ఉంటాయని, ఏ చిన్న సమస్యను అయినా నిర్లక్ష్యం చేయరాదని అన్నారు. అధికారులు తమ దృష్టికి వచ్చిన ప్రతీ సమస్యపై స్పందించి పరిష్కార మార్గాలు చూపాలని అన్నారు. జిల్లాలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లలోని విద్యార్థులు ఇబ్బందులు పడకుండా అన్ని రకాల వసతులను కల్పించాలని, పరిసరాల పరిశుభ్రతను, నాణ్యమైన బోజనాన్ని అందించాలని ఆదేశించారు.




## భూ సమస్యల పరిష్కారానికి

# పటిష్ట చర్యలు

**అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్**

2లో..

**ఓదెల/ పెద్దపల్లి , (అక్షరం న్యూస్) :** ఓదెల మండలంలోని భూ సమస్యల పరిష్కారానికి పటిష్ట చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ ఓదెల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించడానికి వచ్చిన శ్యాంప్రసాద్ వాళ్లకు ఘనంగా స్వాగతం పూల బొకే అందించారు అనంతరం మండలంలో ఉన్న పెండింగ్ ధరణి సమస్యలు ,భూసేకరణ, వివిధ సర్టిఫికెట్ల జారి మొదలగు అంశాల పై రివ్యూ నిర్వహించారుద. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వివిధ సమస్యలపై దరఖాస్తుల సమర్పించేందుకు వచ్చిన రైతులతో అదనపు కలెక్టర్ మాట్లాడి వారి సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. మండలంలో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులను ప్రణాళిక ప్రకారం పరిష్కరించాలని, క్షేత్రస్థాయిలో అవసరమైన ధ్రువీకరణ చేపట్టి పెండింగ్ దరఖాస్తులు పూర్తి చేయాలని అన్నారు. మీసేవ కేంద్రాల ద్వారా వివిధ సర్టిఫికెట్ల కోసం వచ్చిన దరఖాస్తులను సకాలంలో పరిశీలించి సంబంధిత సర్టిఫికెట్లు జారీ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.



# వైద్యులు తమ విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- గర్భిణీ స్త్రీలకు మరింత మెరుగ్గా 102 సేవలు అందించాలి
- ఆసుపత్రి పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత
- ప్రత్యేక నవజాత సంరక్షణ యూనిట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలి
- పెద్దపల్లి మాతా శిశు సంరక్షణ కేంద్రం, గోదావరిఖని ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

2లో

**పెద్దపల్లి, ప్రతినిధి, అక్షరం న్యూస్:** ప్రభుత్వ ఆసుపత్రులలో పని చేసే వైద్యులు తమ విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలని, డ్యూటీ టైం లో పూర్తి స్థాయిలో ఆసుపత్రిలోనే ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి పట్టణంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రం, గోదావరిఖని ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. మాతా శిశు సంరక్షణ కేంద్రంలో ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్ ను కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చిన గర్భిణీ స్త్రీలకు అందుతున్న వైద్య సేవలు, 102 సర్వీస్ సేవలు, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పౌష్టికాహారం, తీసుకోవాల్సిన మందుల పై ఫాలో అప్ చేస్తున్నారా వంటి పలు అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూలి ఆసుపత్రికి వచ్చే ఔట్ పేషెంట్లు వైద్యులను కలిసి, అవసరమైన పరీక్షలు చేయించుకుని మందులు తీసుకుని త్వరగా వెళ్ళె విధంగా చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు.

## మాదకద్రవ్యాల సరఫరా చేసే వారిపై

# కఠినంగా వ్యవహరించాలి

- మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై విస్తృత ప్రచారం చేస్తూ, గంజాయి సరఫరా, వినియోగాన్ని సమూలంగా నియంత్రించేందుకు దృష్టి పెట్టాలి
- పోలీస్ కమిషనర్ సునీల్ దత్





**ఖమ్మం/ తల్లాడ (అక్షరంన్యూస్):** సైబర్ నేరాల ద్వారా సొమ్ము పోగొట్టుకున్న బాధితులు (గోల్డెన్ అవర్) గంట వ్యవధిలో1930కి కాల్ చేయడం ద్వారా లేదా cybercrime.gov.in లో ఫిర్యాదు చేయడం ద్వారా దొంగిలించిన మొత్తాన్ని స్తంభింపజేసే అవకాశాలను గణనీయంగా పెంచుతుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. గురువారం పోలీస్ కాన్ఫరెన్స్ హల్లో పోలీస్ అధికారులతో జరిగిన నేర సమీక్ష సమావేశంలో పోలీస్ స్టేషన్ల వారిగా సైబర్ నేరాలు, ఎన్డీపిఎస్ యాక్ట్, పోక్సో కేసులు, రోడ్డు ప్రమాదాలు, గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులలో చేసిన దర్యాప్తు, విచారణ స్థితిగతులు, మిగతా2 లో..

# మావోయిస్టులు స్వచ్ఛందంగా జనజీవన స్రవంతిలో కలవాలి

- ముగ్గురు మావోయిస్టులు ఒక సానుభూతి పరుడు అరెస్ట్
- అభివృద్ధిని అడ్డుకునే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం
- జిల్లా ఎస్పీ: రోహిత్ రాజు



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ అక్షరం న్యూస్:** అజ్ఞాతంగా నిషేధిత మావోయిస్టు పార్టీలో పనిచేస్తున్న సభ్యులు మరియు నాయకులు స్వచ్ఛందంగా తమంతట తాముగా జవజీవన ప్రవంతిలో కలవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పిలుపునిచ్చారు. ఏసీఎంతో సహా ముగ్గురు మావోయిస్టులు మరియు ఒక సాసుభూతిపరుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. దామరతోగు అటవీ ప్రాంతంలో జరిగిన ఎదురుకాల్పులలో తప్పించుకొని పారిపోయిన నిషేధిత మావోయిస్టుల ఆచూకి కోసం గుండాల పోలీస్ స్టేషన్ మిగతా2 లో..

# షెడ్యూల్డ్ తెగల ప్రజల సమస్యలు త్వరగా పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి)



జిల్లాలో భూ సమస్యలు ఎదుర్కొంటున్న ఎస్టి, ఎస్సి ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించాలని, గ్రామాలలో వెలసిన మద్యం బెల్టు షాపులపై ఎక్సైజ్ శాఖ కఠినంగా వ్యవహరించాలని, మెడికల్ కాలేజి నిర్మాణంలో భూమి కోల్పోయిన భూ నిర్వాసితుల సమస్యలను త్వరగా పరిష్కరించాలని అన్నారు. విద్యా శాఖలో ఉన్న పలు సమస్యల పరిష్కారం కోసం పలు సూచనలు, సలహాలు చేశారు. అనంతరం వివిధ సమస్యలపై జిల్లాలోని పలు మండలాల పిటిషనర్లు జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులకు దరఖాస్తులు అందజేశారు. పిటిషనర్లు ఇచ్చిన ధరఖాస్తులను పరిశీలించి త్వరగా పరిష్కరించాలని అన్నారు. ఎక్కడ కూడా హక్కుల ఉల్లంఘన జరుగకుండా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో మహబూబాబాద్,అడ్రీఓ ఎల్. అలివేలు, జెడ్.పి సీ.ఈ.ఓ నర్మద, డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ కళావతి బాయి, ఏ.డి సర్వే ల్యాండ్ అధికారి నరసింహ మూర్తి, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల సరఫరా చేసే వారిపై కఠినంగా వ్యవహరించాలి

(మొదటి పేజీ తరువాయి)

పెండింగ్ కేసుల పురోగతిపై పోలీస్ కమిషనర్ సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ...సైబర్ నేరాలలో ఫిర్యాదు చేయడం ఆలస్యం అయితే సైబర్ నేరగాళ్లు కాజేసిన సొమ్మును వేరు వేరు అకౌంట్లలోకి బదిలీ చేసి... దేశంలోని మారుమూల ప్రాంతాల్లోని బ్యాంకుల నుంచి డ్రా చేసుకునేందుకు ఆవకాశం వుంటుందన్నారు. తద్వారా దర్యాప్తు, రికవరీ మరింత ఆలస్యమవుతోందని అన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో విధిగా విజబుల్ పోలీసింగ్ విధిగా అమలు చేయాలని, అదేవిధంగా సమాచార సేకరణలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ.. చట్టవ్యతిరేక కార్యకాలపాలను కట్టడి చేయాలని అన్నారు. మాదకద్రవ్యాల సరఫరా చేసే వారిపై అత్యంత కఠినంగా వ్యవహరించాలని అన్నారు.మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై విస్తృత ప్రచారం చేస్తూ, గంజాయి సరఫరా, వినియోగాన్ని సమూలంగా నియంత్రించేందుకు దృష్టి పెట్టాలని అన్నారు. యువత డ్రగ్స్ కు ఆకర్షితులైతే బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలు బారిన పడకుండా బ్లాక్ స్పాట్ గా గుర్తించిన ప్రదేశాల్లో లోపాలను సరిదిద్ది సిగ్నల్ లైట్లు, బారికేడ్ల వినియోగం, రేడియం స్టిక్కర్లు, సైన్ బోర్డులు, స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు చేయాలి. స్పెషల్ డ్రైవ్ నిర్వహించి మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. నగర పరిధిలో ట్రాఫిక్ ?సమస్యల పరిష్కారానికి విస్తృత స్థాయిలో చర్యలు చేపట్టాల్సిన అవసరముందని అన్నారు. ఆ దిశగా ట్రాఫిక్ అధికారులు దృష్టిని కేంద్రీకరించాలని ఆదేశించారు. ట్రాఫిక్? పరిస్థితిపై పోలీస్ కమిషనర్ సమీక్షించారు. ప్రజల ట్రాఫిక్? ఇబ్బందుల పరిష్కారానికి, ట్రాఫిక్? క్రమబద్ధీకరణకు చేపట్టాల్సిన చర్యలపై సూచనలు చేశారు.కొత్త క్రిమినల్ చట్టాలు అమల్లో భాగంగా పోలీస్ అధికారులు మరింత సమర్ధవంతంగా విధులు నిర్వహించాల్సిన అవసరం వుందన్నారు. ఈ చట్టాల ద్వారా జీరో ఎఫ్ఐఆర్ మొదలు ఆన్‌లైన్‌లో పోలీసులకు ఫిర్యాదు, ఎస్ఎంఎస్ వంటి ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్స్ ద్వారా సమన్లు జారీ చేయడం, క్రూరమైన నేరాలకు సంబంధించిన నేర దృశ్యాలను తప్పనిసరి వీడియోగ్రఫీ వంటి నిబంధనలతో న్యాయ వ్యవస్థలో తీసుకొచ్చిన కీలక మార్పులను దృష్టిలో పెట్టుకొని కేసుల విచారణ /దర్యాప్తు చేయాలని సూచించారు. సమావేశంలో అడిషనల్ డీసీపీ లా%ఆర్డర్ ప్రసాద్ రావు, అడిషనల్ డీసీపీ అడ్మిన్ నరేష్ కుమార్, ఏసీపీలు రమణమూర్తి, తిరుపతిరెడ్డి, రహెమాన్, రఘు, శ్రీనివాసరావు, వెంకటేశ్, ప్రసన్న కుమార్, రవి, ఫణిందర్ సాంబరాజు,మల్లయ్య, పాల్గొన్నారు.

## 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటానికి దక్కిన ఫలితం...



**మహబూబాబాద్ /గార్ల /ఆగస్టు1/అక్షరం న్యూస్:** బయ్యారం మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం ముందు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సోమవరపు రవి మాదిగ ఆధ్వర్యంలో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు సుప్రీంకోర్టు సానుకూలంగా తీర్పు ఇచ్చిన సందర్భంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, బాణాసంచలు పేల్చి, స్వీట్లు పంపిణీ చేస్తూ సంబరాలు చేశారు. అనంతరం ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నెమలి బిక్షపతి మాదిగ,గంట శ్రీనివాస్ మాదిగ,పి ఏ సి ఎస్ వైస్ చైర్మన్ గంగుల సత్యానారాయణ బైండ్ల ,పోతురాజు రాజశేఖర్ మాదిగ మాట్లాడుతూ, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి 30 ఏళ్లు సుదీర్ఘమైనటువంటి శాంతియుత పోరాటానికి భారత అత్యున్నత న్యాయస్థానం న్యాయం చేసిందని మాదిగ,మాదిగ ఉపకులాలకు చెందిన 59 కులాలకు ఎస్సీ రిజర్వేషన్ సమపాళ్లలో అంది అన్ని వర్గాల అభివృద్ధి చెందుతాయని ఎలాంటి తారతమ్యం లేకుండా మాదిగ, మాదిగ ఉపకులాలు 59 తెగలవారు హర్షం వ్యక్తం చేయాల్సిన అవసరం ఉందని వారన్నారు. అంతేకాదు వర్గీకరణ చేసే అధికారం రాష్ట్రాలకే ఉందని సుప్రీంకోర్టు స్పష్టం చేసిందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ పోరాటంలో చాలా మంది అసువులు బాశారని,వర్గీకరణ ఉద్యమాన్ని దెబ్బ తీసేందుకు ఎన్నో కుట్రలు చేశారని అయినా మొక్కవోని ధైర్యంతో ఏమాత్రం సహనం కోల్పోకుండా పట్టుదలతో పోరాటం చేసి విజయం సాధించమని, న్యాయం కోసం ఎమ్మార్పీఎస్‌కు అండగా నిలబడిన వారందరికీ ఈ విజయం అంకితమని తెలిపారు. సుప్రీం కోర్ట్ ఇచ్చిన తీర్పుపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి ఎస్సీ వర్గీకరణ తీర్పును ఆహ్వానిస్తున్నామని,దేశంలో అందరికంటే ముందు ఏ,బీ, సీ, డీ వర్గీకరణ తెలంగాణలో అమలు చేస్తామని, అవసరమైతే ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్లలో వర్గీకరణ అమలుకు ఆర్డినెన్స్ తీసుకొస్తామని స్పష్టం చేసినందుకు యావత్ తెలంగాణ మాదిగ జాతి తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు సంగెపొంగు శ్రీనివాస్ మాదిగ, మందుల గణేష్ మాదిగ,తుడుం రాజేష్ మాదిగ,మబ్బు ప్రశాంత్ మాదిగ,పోతురాజు అలెగ్జాండర్ మాదిగ,మరికంటి నరేష్ మాదిగ,కోట సుధాకంత్ మాదిగ, బైరగ్గ వీరబాబు మాదిగ, కొండ వెంకటేశ్వర్లు మాదిగ, సహదేవులు మాదిగ,మట్టె భద్రమ్మ మాదిగ, మట్టె పద్మ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టులు స్వచ్ఛందంగా జనజీవన స్రవంతిలో కలవాలి

(మొదటి పేజీ తరువాయి)

పరిధిలోని దామరతోగు అటవీ ప్రాంతంలో నలుధిక్కులా పోలీసు బలగాలను మోహరించి గాలింపు చర్యలు చేపట్టడం జరిగిందని, ఇదే క్రమంలో దామరతోగు గ్రామానికి దక్షిణాన గల అటవీ ప్రాంతంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్పెషల్ పార్టీ పోలీసులు కూబింగ్ నిర్వహిస్తుండగా గురువారం తెలవారుజామున ముగ్గురు మగ వ్యక్తులు మరియు ఒక మహిళ పోలీసు వారిని గమనించి దాక్కునేందుకు ప్రయత్నిస్తూ అనుమానాస్పదంగా కనబడడంతో వారిని అదుపులోకి తీసుకుని విచారించగా వారిలో ఇద్దరు వ్యక్తులు మరియు ఒక మహిళ నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ దళ సభ్యులని, మరొక వ్యక్తి గుండాల మండలం దామరలోగు గ్రామానికి చెందిన నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ సానుభూతిపరుడని తేలిందని . వీరి వద్ద నుండి ఒక ఇన్సాస్ మారణాయుధాన్ని, దానికి సంబంధించిన 29 రౌండ్లు గల రెండు లోడెడ్ మ్యాగ్జిన్ లను మరియు పౌచ్ ఆలివ్ గ్రీన్ రంగు దుస్తుల ను స్వాధీనం చేసుకోవడమైనదని వివరించారు. వీరు ముగ్గురు మావోయిస్టులు మరియు సానుభూతిపరుడైన ముకేష్, ఇతర సానుభూతిపరులతో కలిసి దామరతోగులో సభలు సమావేశాలు నిర్వహించి జిల్లాలో పార్టీ పునర్నిర్మాణం చేయాలని, అమరవీరుల త్యాగాలను అందరికీ తెలిసేలా చాటింపు వేయాలని చర్చిస్తున్న సమయంలో పోలీసువారు వారిని పట్టుకుని విచారించి అదుపులోకి తీసుకోవడం జరిగిందని, ఇట్టి తీవ్రవాదులపై గుండాల పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయబడినదని, వీరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. జనజీవన స్రవంతిలో కలిసిన వారికి గౌరవప్రదమైన తగిన పునరావాసం తెలంగాణా ప్రభుత్వం కలిపించడానికి సిద్ధంగా ఉందని, మావోయిస్టు పార్టీ కాలం చెల్లిన సిద్ధాంతాలతో విప్లవం పేరుతో ప్రజలను మభ్యపెడుతూ, మాయ చేస్తూ, అమాయకుల వద్ద నుండి చందాల రూపంలో దౌర్జన్యంగా డబ్బులు వసూలు చేస్తున్నారని, డబ్బులు ఇవ్వకుండా నిరాకరించిన వారిని పోలీసు ఇన్ఫార్మర్ నెపంతో, ప్రజాద్రోహులుగా ముద్రవేసి హతమార్చడం పరిపాటిగా మారిందని, నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గానీ సహకరిస్తూ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ , అమాయకపు ఆదివాసీ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ, ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధిని అడ్డుకునే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

## వైద్యులు తమ విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆసుపత్రిలో లేబర్ వార్డ్, ఆపరేషన్ థియేటర్ , జనరల్ వార్డులకు కేటాయించిన వైద్యులు సదరు విధులు నిర్వహించిన తర్వాత ఔట్ పేషంట్ల ను కూడా చూడాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన గర్భిణీ స్త్రీలు ప్రైవేట్ కు వెళ్లే అవసరం, అవకాశం కల్పించ వద్దని, ప్రభుత్వ రంగంలో అత్యధిక ప్రసవాలు జరిగే విధంగా చూడాలని అన్నారు. గర్భిణీ స్త్రీలకు అందించే 102 అమ్మ ఒడి వాహన సేవలను మరింత మెరుగ్గా అందించాలని అన్నారు. ఆసుపత్రిలో ప్రత్యేక నవ జాతు శిశువు సంరక్షణ యూనిట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. కొత్తగా పుట్టిన శిశువు అవసరమైన ప్రత్యేక మందుల జాబితా అందిస్తే వాటిని సిద్ధం చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న టిఫా స్కానింగ్ యంత్రాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని, అవసరమైన ప్రతి గర్భిణీ మహిళకు తప్పనిసరిగా టిఫా స్కానింగ్ చేయాలని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలో గైనకాలజిస్టులు, చిన్నపిల్లల వైద్యులు, ఇతర వైద్య సిబ్బంది తమ విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలని, డ్యూటీ పీరియడ్ లో పూర్తి స్థాయిలో ఆసుపత్రిలోనే అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రి పరిసరాలు, ప్రాంగణం పరిశుభ్రంగా ఉండాలని, పారిశుద్ధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని కలెక్టర్ అన్నారు. ఎంసిహెచ్ పారిశుద్ధ్య నిర్వహణ పట్ల అసంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్ సంబంధిత కాంట్రాక్టర్ కు వెంటనే నోటీసు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం గోదావరిఖని లోని ఏరియా ఆసుపత్రిని కలెక్టర్ పరిశీలించారు . ఆసుపత్రిలోని జనరేటర్ మరమ్మత్తు, ఆసుపత్రిలో అవసరమైన రినోవేషన్ పనులకు ప్రతిపాదనలు రూపొందించి సమర్పించాలని కలెక్టర్ టిఎస్ఎంఐడిసి అధికారులకు సూచించారు. ఆస్పత్రి వద్ద నిర్మించిన అదనపు వడకల బ్లాక్ కు నీటి సమస్య పరిష్కారానికి ఆర్వో ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఆస్పత్రిలోని ప్రతి వార్డును తనిఖీ చేసిన కలెక్టర్ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. ఈ తనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట గోదావరిఖని ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దయాల్ సింగ్, పెద్దపల్లి సివిల్ సర్జన్ డాక్టర్ శ్రీధర్ చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ రవీందర్ ,నర్సింగ్ సూపర్డెంట్, క్వాలిటీ మేనేజర్ అనిల్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి పటిష్ట చర్యలు

(మొదటి పేజీ తరువాయి)



అనంతరం తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో వన మహోత్సవం కార్యక్రమం కింద అదనపు కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ సమావేశంలో ఓదెల మండల తహసిల్దార్ యాకన్న , డిప్యూటీ తహసిల్దార్ అనిల్ కుమార్ , ఎంపిఎస్ఓ మల్లేశ్, గిర్దావర్ రమేష్, మహేష్ జూనియర్ అసిస్టెంట్ అనిల్ కుమార్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ రిజర్వేషన్ల చరిత్రాత్మక తీర్పు ను స్వాగతిస్తున్నాం

**- ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి ఆగస్టు 1 అక్షరం ప్రతినిధి:** ఎస్సీ వర్గీకరణపై సుప్రీం చారిత్రాక తీర్పు వెలువరించింది అని, ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పును గౌరవిస్తూ తెలంగాణ రాష్ట్రంలోఎస్సీ వర్గీకరణ ను వెంటనే అమలు చేస్తామని ప్రకటించినటువంటి ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేస్తున్నాం అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. 50ఏళ్ల సుదీర్ఘ సమస్యకు నేడు పరిష్కారం లభించింది అని, ఎన్నో ఏళ్ల పోరాటానికి నేడు ఫలితం లభించింది. ఎన్నో త్యాగాలకు గౌరవం దక్కింది, దశాబ్దాల కల నెరవేరింది, దళితులందరికీ ఇది పండుగ రోజు అని తెలియచేసారు. దశాబ్దాలుగా వెనుకబడ్డ ఎన్నో పేద కులాలకు ఈ చరిత్రాత్మక తీర్పు వల్ల న్యాయం జరుగుతుందని మనం ప్రతి ఒక్కరం ఆశిద్దాం. తెలుగు రాష్ట్రాల్లో ఈ విషయాన్ని తెర మీదికి తీసుకొచ్చి మూడు దశాబ్దాల పోరాటాన్ని నిర్వహించిన మంద కృష్ణ మాదిగ కి, మిగతా ఉద్యమకారులందరికీ, ఈ అంశాన్ని సమర్ధించిన అన్ని రాజకీయ పార్టీలకు నా ప్రత్యేక అభినందనలు తెలియచేస్తున్నాం అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.

## మందకృష్ణ మాదిగ, సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ -01(అక్షరం న్యూస్ ):** ఎస్సీ ఉమ్మడి రిజర్వేషన్లలో ఏబిసిడి వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం కల్పిస్తూ గురువారం సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ “చంద్ర చూడ్” నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల ధర్మాసనం 6: 1 నిష్పత్తిలో తీర్పు వెలువరించడం పట్ల ముస్తాబాద్ మండలం తుర్కపల్లి గ్రామంలో తుర్కపల్లి గ్రామస్తుల ఆధ్వర్యంలో పోచమ్మ ఆలయం వద్ద మందకృష్ణ మాదిగ, సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణకు చాలా సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న ముంద కృష్ణ మాదిగకి పార్లమెంటు ఎలక్షన్ సందర్భంగా ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా నిర్ణయం తీసుకున్న నరేంద్రమోడీ కి తుర్కపల్లి గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు మాదిగలు ఇతర ఉపకులాల 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటం ఫలించిందన్నారు. మందకృష్ణ నాయకత్వం చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు . ఈ వర్గీకరణ సమర్ధనీయమని, దీనిపై రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం కలిపిస్తూ ఆదేశాలు జారీ చేసిన సుప్రీంకోర్టు న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో తుర్కపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు

## నూతన ఎస్ఐని సన్మానం



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ -01(అక్షరం న్యూస్ ):** ముస్తాబాద్ మండలంలోని గూడూరు గ్రామ బీ ఆర్ ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు వంగూరి దిలీప్ ఆధ్వర్యంలో ముస్తాబాద్ నూతనంగా బాధ్యతలు చెప్పట్టిన ఎస్సై సిహెచ్ గణేష్ ని మర్యాదపూర్వాంగా కలిశారు. అనంతరం శాలువా తో సన్మానం చేసి శుభాకాంక్షలు లు తెలిపారు ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ యూత్ అధ్యక్షులు వంగూరి దిలీప్ చెక్కపెల్లి వెంకటేష్ మనీష్, వసంత్, వెంకటేష్, గణేష్ మహేష్ టిల్లు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ తీర్పు చారిత్రాత్మక తీర్పు ఉపాధ్యాయుల్లో ఆనందోత్సాహం



**సూర్యాపేట) నేరేడుచర్ల/ ఆగస్టు 01(అక్షరం న్యూస్):** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల లో ఎస్సీ వర్గీకరణ తుది తీర్పు సందర్భంగా మందకృష్ణ మాదిగ కి కృతజ్ఞతలు తెలియజేస్తూ పాఠశాల సిబ్బందికి తోటి మిత్రులకు స్వీట్లు పంపిణీ కార్యక్రమం చేసి ఆనందోత్సవాలు జరుపుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శ్రీబట్టు మధు మాదిగ ఎమ్. ఈ.ఎఫ్ పూర్వ జిల్లా బాధ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు మాదిగ పిడమర్తి వీరబాబు మాతంగి సైదులు ఎడవల్లి జానయ్య మాదిగ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎల్ శ్రీనివాసరావు ఈ సందర్భంగా ఆధునిక అంబేద్కర్ మందకృష్ణ మాదిగ గారి సేవలను కొనియాడారు..... తీర్పు రావడం శుభ పరిణామం అని సంతోషం వ్యక్తం చేశారు . ఈ సందర్భంగా మధుమాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఎంఈఎఫ్ అన్ని అనుబంధ సంఘాల పోరాటానికి ధన్యవాదాలు తెలియజేశారు.

# మోడీ ప్రభుత్వంలో గాడితప్పిన విద్యా వ్యవస్థ..

**- ఎంసిపిఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్**








**శేరిలింగంపల్లి ఆగస్టు 1 అక్షరం ప్రతినిధి:** బాగ్ లింగంపల్లి ఓంకార్ భవన్ బి ఎన్ హాల్ లో అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (ఏఐఫ్డిఎస్) జాతీయ జనరల్ బాడీ సమావేశాలు అధ్యక్ష వర్గం రాజు కుమార్ (బీహార్ రాష్ట్రం) ఏఐఫ్డిఎస్ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి (తెలంగాణ రాష్ట్ర%శీ%) అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. జాతీయ జనరల్ బాడీ సమావేశాల సూచికగా ఏఐఫ్డిఎస్ జాతీయ కన్వీనర్ మైత్రి రాజశేఖర్ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది అనంతరం ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి యంసిపిఐ(యు) పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మద్ది కాయల అశోక్ ఓంకార్ గారు హాజరై మాట్లాడుతూ..కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి తన రెండవసారి ప్రభుత్వం ఏర్పడిన కాలంలోనే విద్యా కాషాయీకరణ చేయడమే ముఖ్య అజెండగా పనిచేస్తుంది. అందుకు తగ్గట్టుగానే విద్య వ్యవస్థలో పలు మార్పులు చేర్పులు చేస్తూ దేశ స్వతంత్ర పోరాటంలో ముఖ్యపాత్ర పోషించిన ఎందరో విప్లకారుల చరిత్రలను పాఠ్య పుస్తకాలను తొలగించి నీపు -2020 ద్వారా బలవంతంగా మూఢనమ్మకాలను ప్రేరేపించే విధంగా నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు చేయడం ద్వారా ఆర్ఎస్ఎస్ కన్నుసన్నల్లోని బిజెపి యొక్క వ్యక్తిగత వాదమైన మనువాదాన్ని విద్యాకాషాయీ కరణలను అమలు చేసే దిశగా బలంగా పూనుకుంది కావున బిజెపి యొక్క మనువాద మత చాందస భావాలను ఏఐఎఫ్డిఎస్ దేశవ్యాప్తంగా వ్యతిరేకిస్తూ శాస్త్రీయ విద్యా విధానం కావాలని, ప్రైవేట్ యూనివర్సిటీ బిల్లులకు వ్యతిరేకంగా మరియు ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలను రద్దు చేసి కామన్ స్కూల్ విద్యా విధానంపై అనేక పోరాటాలు చేయాలనీ వారు పిలుపునిచ్చారు. భవిష్యత్తులో కూడా విద్యార్థి లోకానికి అండగా మరెన్నో సమస్యలపై పోరాటాలు నిర్వహించాలని ఆయన అన్నారు. బిజెపి పార్టీ 2014 ఎన్నికల వాగ్దానాల్లో విద్యార్థి లోకానికి మరియు నిరుద్యోగ యువతకు అనేక వాగ్దానాలు చేసింది వాటిలో ప్రధానంగా సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్న కేంద్ర ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వకపోగా నేడు దేశంలో అనేక పోటీ పరీక్షల పత్రాల లీకేజీలను అరికట్టడంలో పూర్తిగా విఫలమైంది తద్వారా గడిచిన ఏడు సంవత్సరాల లో 15 రాష్ట్రాల వారిగా 70సార్లు పరీక్ష పత్రాలు లీకేజ్ అవ్వడంలో ఒక కోటి 7%శీ% లక్షల మంది విద్యార్థులకు పరీక్షలు రాయలేక నష్టపోయారు. ఈ యొక్క లీకేజీల పరంపర నేటికీ అనగా 2024 నీట్ వరకూ నిర్విరామంగా కొనసాగుతుంది లీకేజీ వల్ల 24 లక్షల మంది విద్యార్థులపై తీవ్ర ప్రభావం పడింది ఈ లీకేజీ కారణంగా యుజిసి నెట్ ఎగ్జామ్ కూడా వాయిదా పడింది తక్షణమే కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలనివారు కేంద్ర ప్రభుత్వన్నీ డిమాండ్ చేశారు దేశవ్యాప్తంగా ఉద్యమాలు చేస్తున్న లీకేజీలను కారణమైన నేరస్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోకుండా కేంద్ర విద్యా శాఖ అధికారులు మరియు కేంద్ర దర్యాప్తు సంస్థలు మౌనం వహించడం సిగ్గుచేటు అని ఆయన అన్నారు. ఏఐఎఫ్డిఎస్ జాతీయ కన్వీనర్ మైత్రీ రాజశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థి నిరుద్యోగ విధానాలకు వ్యతిరేకంగా గత ప్రభుత్వంలో విఫలమైన కేజీ టూ పీజీ విద్యా విధానంతో పాటు సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో మరియు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ హాస్టల్లో మౌలిక వసతులు కల్పిస్తూ టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బంది కొరతను భర్తీ చేసి ప్రభుత్వ విద్య వ్యవస్థను పటిష్టం చేయాలని పెండింగ్లో ఉన్న స్కాలర్షిపులు ఫీజు రియంబర్స్ మెంట్ ప్రభుత్వ యూనివర్సిటీలకు అధిక నిధులు కేటాయించాలని సమరశిల పోరాటాలు నిర్మించాలని సంకల్పంతో అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య జాతీయ జనరల్ బాడీ సమావేశాలు నిర్వహిస్తున్నామని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ ఫ్ డి ఎస్ నిర్మాణ బాధ్యులు వస్కుల మట్టయ్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పల్లె మురళి గడ్డం నాగార్జున, పోతుగంటి కాశి, భరత్, జబ్బర్ నాయక్, జన్ను రమేష్ టింకటి కుమార్ గడ్డం శ్రీకాంత్ ఏ ఐ ఫ్ డి వై జాతీయ కమిటీ సభ్యులు వనం సుధాకర్, ఏ ఐ ఎఫ్ డి వై జాతీయ సహాయ కార్యదర్శి గాదగోని రవి పొలబోయినరాజు, బిందు , రాకేష్ బన్ని తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డలపై సీఎం వ్యాఖ్యలకు తీవ్ర నిరసన..






**-మియాపూర్ ఆల్విన్ కూడలి లో దిష్టిబొమ్మ దగ్ధం**

**శేరిలింగంపల్లి ఆగస్టు 1 అక్షరం ప్రతినిధి :** మియాపూర్ ఆల్విన్ చౌరస్తాలో నిరసనగా శాసన సభ సాక్షిగా బిఆర్ఎస్ ఆడబిడ్డల పై సిఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా మియాపూర్ ఆల్విన్ కాలనీ కూడలిలో దిష్టి బొమ్మ దగ్ధం చేసే కార్యక్రమాన్ని నిర్వహించాం. బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం పిలుపు పై శేరిలింగంపల్లి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించరు. బేషరుతుగా బిఆర్ఎస్ ఆడబిడ్డలకు సిఎం క్షమాపణలు వెంటనే చెప్పాలని డిమాండ్ చేస్తూ ఆల్విన్ కాలనీ కూడలిలో బారి నీరసన కార్యక్రమం చేపట్టాం. బిఆర్ఎస్ కార్పొరేటర్ రోజా దేవి రంగా రావు, ఉద్యమ కారుడు మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ఆధ్వర్యంలో భారీ నిరసన.. దిష్టి బొమ్మ దగ్ధం అనంతరం కార్పొరేటర్ రోజాదేవి, రంగా రావు, మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా మాట్లాడుతూ శాసన సభ సాక్షిగా బిఆర్ఎస్ పార్టీ ఆడబిడ్డలను అవమానపరిచేరీతిలో సీఎం మాట్లాడడం తగదని వెంటనే ఆడ బిడ్డలయిన మాజీ మంత్రులు , ఎమ్మెల్యేలు సబితా ఇంద్ర రెడ్డి, సునీత లక్ష్మా రెడ్డి లకు బేషరతుగా వెంటనే సీఎం క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసారు ఒకవేళ క్షమాపణలు చెప్పకపోతే సీఎం ఇంటికి బిఆర్ఎస్ ఆడబిడ్డలతో ముట్టడిస్తామని హెచ్చరించారు. అధిష్ఠానం పిలుపు పై భారీ సంఖ్యలో బిఆర్ఎస్ శ్రేణులు ఈ నిరసనలో పాల్గొన్నారని వారు పేర్కొన్నారు. అనంతరం సాయిబాబా, రోజా దేవిని మియాపూర్ పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఆ తరువాత పెద్దసంఖ్యలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలంతా పోలీస్ స్టేషన్ కు చేరుకోవడం తో అరెస్ట్ చేసిన వారిని వదిలేశారు. ఈ కార్యక్రమంలో మాధవరం రంగారావు, పురుషోత్తం యాదవ్, వాలా హరీష్ రావు, పెద్ద భాస్కర్, భద్రన్న, మరబోయిన రవీ యాదవ్, మిద్దెల మల్లారెడ్డి, గుర్ల తిరుమలేష్, బిఎస్ఎన్ కిరణ్ యాదవ్, జనార్దన్ గౌడ్, బాబు మోహన్ మల్లేష్ గోపరాజు శ్రీనివాస్, రాగం జంగయ్య యాదవ్, శంకరి రాజు ముదిరజ్, దరుగుపల్లి నరేష్, రమేష్ గౌడ్, అంజమ్మ, సౌజన్య, భాగ్యలక్ష్మి, రమాదేవి, స్వరూప, సుజాత, రాములమ్మ, శేఖర్ గౌడ్, మల్లేష్, శ్రీనివాస్, ప్రభాకర్, బాలమణి, సుగుణ, నవాజ్, అజీమ్,లాయక్ ఖాన్,అజయ్ గౌడ్, పెద్ద సంఖ్యలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఉద్యమ కారులు పాల్గొనడం జరిగింది.

# గంటెల షష్ఠి పూర్తి సందర్భంగా నిరుపేదలకు చీరల పంపిణి



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ -01(అక్షరం న్యూస్ ):** సామాజిక సేవ కార్యక్రమాలకు ఎల్లప్పుడు ముందుండే గూడెం గ్రామానికి చెందిన చిట్నేనిమాధవివెంకటేశ్వరరావు, విద్యాసాగర్ రావు ల గురువు అయిన గంటెల వేంకట రమణా షష్టిపూర్తి సందర్భంగా నిరుపేద మహిళ లకు చీరలపంపిణి కార్యక్రమం చేపట్టారు. పంపిణి పై చిప్పల పల్లి .మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ కొమ్మేట రాజమల్లు చిప్పలపల్లిలో నిరుపేద కుటుంబాలకు పంపిణి చేయాలని వారి దృష్టికి తీసుకుపోవడంతో చిప్పల పల్లి గ్రామంలో స్థానిక నాయకులు మాజీ ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో 60 మంది నిరుపేద కుటుంబాలకు చీరల పంపిణీ చేశారు.ఈ సందర్బంగా గ్రామస్తులు మాట్లాడుతూ సేవ చేయడంలో ఎంతో తృప్తి ఇస్తుందనీ సేవ చేయడం వల్ల పేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు పేర్కొన్నారు. పంపిణి చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గాడిచేర్ల దేవయ్య , బీ ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తాడేపు ఏల్లం బీ ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాచెటి లక్ష్మణ్ ప్యాక్స్ డైరెక్టర్ గాడిచేర్ల రామచంద్రం, చిలివెరి స్వామి, జెల్ల శ్రీను, కంచర్ల రాజలింగము, గాడిచేర్ల కిషన్, మాధవ్ రెడ్డి,బాబు,రాజయ్య, రమేష్, దేవరాజు, వేంకటనర్స్, బాల కొమ్మురయ్య, లింగం, అజయ్ శ్రీను,ఉమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# అంధకారంలో సబ్ రిజిస్టార్ కార్యాలయం..






**- నిలిచిపోయిన రిజిస్ట్రేషన్లు.**

**- కరెంటు లేక, రిజిస్ట్రేషన్లు కాక, తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు.**

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఆగస్టు - 01 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేముల వాడ పట్టణంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయంలో కరెంటు కష్టాలు మొదలయ్యాయి. సబ్ రిజిస్టర్ కార్యాలయానికి సంబంధించిన కరెంటు బిల్లులు 2 లక్షల 53 వేల 94 రూపాయలలో బకాయిలు చెల్లించకపోవడంతో సెస్ అధికారులు సబ్ రిజిస్టర్ కార్యాలయానికి కరెంటు నిలిపివేశారు. దీనితో సబ్ రిజిస్టర్ కార్యాలయానికి రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. కరెంటు బకాయిలు సబ్ రిజిస్టర్ కార్యాలయం అధికారులు ఎప్పుడు కడతారో..? సబ్ రిజిస్టార్ కార్యాలయానికి కరెంటు పునరుద్ధరణ ఎప్పుడు జరుగుతుందో..? కార్యాలయానికి వచ్చిన ప్రజలకు రిజిస్ట్రేషన్లు ఎప్పుడు అవుతాయో..? తెలియని అయోమయ పరిస్థితి వేములవాడ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో నెలకొని ఉంది. రాష్ట్ర ప్రభుత్వానికి భారీ మొత్తంలో ఆదాయం వచ్చే సబ్ రిజిస్టర్ కార్యాలయానికి కరెంటు లేకపోవడం విచారించదగ్గ విషయమని ప్రజలు వాపోతున్నారు. సబ్ రిజిస్టర్ కార్యాలయం అధికారులు వెంటనే స్పందించి కరెంటు బిల్లుల బకాయిలను చెల్లించి సబ్ రిజిస్టర్ కార్యాలయానికి కరెంటును పునరుద్ధరించాలని ప్రజలు కోరుతున్నారు.

# సీఎం డిప్యూటీ సీఎంలు బేషరతుగా క్షమాపణలు చెప్పాలి



**- జిల్లా కేంద్రంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బిఆర్ఎస్ నాయకులు**

**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 01 అక్షరం న్యూస్ :** తెలంగాణ శాసనసభలో బిఆర్ఎస్ పార్టీ మహిళ ఎమ్మెల్యేలపై సీఎం మరియు డిప్యూటీ సీఎంలు చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు మరియు పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి దాసరి మనోహర్ రెడ్డి ఆదేశాల మేరకు పెద్దపల్లి పట్టణ శాఖ ఆధ్వర్యంలో పెద్దపల్లి బస్టాండ్ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్ మాట్లాడుతూ మన భారతదేశంలో ఎంతో గౌరవించే ఆడబిడ్డలను అసెంబ్లీలో అవమానపరిచే విధంగా అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి అదేవిధంగా డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క బేషరతుగా క్షమాపణ చెప్పాలని బిఆర్ఎస్ పార్టీ తరఫున డిమాండ్ చేయడం చేశారు.

అదేవిధంగా ఆడబిడ్డలను అవమానించిన వారు క్షమాపణ చెప్పే వరకు కూడా బిఆర్ఎస్ పార్టీ పక్షాన మా పోరాటం కొనసాగిస్తామని తెలియజేయడం జరిగింది అధికారం ఎవరికి శాశ్వతం కాదని పోలీసులతో అక్రమ అరెస్టులు చేయించడం వల్ల పోరాటం ఆగదని అన్నారు కాంగ్రెస్ పార్టీకి ముందు ముందు ప్రజలే బుద్ధి చెప్తారన్నారు నిరసన కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్ మున్సిపల్ కౌన్సిలర్లు రేవల్లి స్వామి కనుకుర్తి కార్తీక్ కో ఆప్షన్ సభ్యులు చంద్రమౌళి ఫహీం పార్టీ నాయకులు సయ్యద్ ముబీనోద్దీన్ వెన్నం రవీందర్ కాశి పాక వాసు పల్లె మధు నెత్తెట్ల సతీష్ యాదవ్ జావీద్ లవన్ కుమార్ కొంతం సురేష్.వైద శ్రీనివాస్ బైరం నటరాజ్ కమటం శ్రీధర్ ముత్యాల లక్ష్మణ్ గౌడ్ కేశవరెడ్డి ముబషీర్ అతిక్ మహబూబ్ లతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ విద్యార్థినికి లయన్స్ క్లబ్ చేయూత




**శేరిలింగంపల్లి ఆగస్టు 1 అక్షరం ప్రతినిధి :** చందానగర్ హుడాకాలనీకి చెందిన రంగారెడ్డి కుమార్తె మాణిక్య రెడ్డి మాల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో 3 సంవత్సరం విద్యాను అభ్యసిస్తుంది. విద్యల్లో రాణిస్తున్న మౌనిక రెడ్డికి లయన్స్ క్లభ్ ఆఫ్ హెూప్ రూ 30 వేల రూపాయలను చందానగర్ లోని హెూప్ కార్యాలయంలో అందచేసారు. ఈ సందర్భంగా లయన్స్ క్లభ్ జోన్ చైర్మేన్ కొండ విజయ్ కుమార్ మాట్లాడుతూ తమ క్లభ్ ద్వారా గత 3 సంవత్సరాలుగా మౌనిక రెడ్డికి ఆర్థిక సహయం అందచేస్తున్నట్లు కొండ తెలిపారు. తమ క్లభ్ ద్వారా రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యాక్రమాలు చేపట్టనున్నట్లు లయన్స్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లభ్ అద్యక్షుడు బసిరెడ్డి మధూసుధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శాంతి భూషన్ రెడ్డి, ట్రెజరర్ రెడ్డి ప్రవీణ్ రెడ్డి, మారం వెంకట్, నూకల సందీప్, మారం ప్రసాద్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్లపై సుప్రీం కోర్టు తీర్పును స్వాగతీస్తున్నాం



**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 01 అక్షరం న్యూస్ :** ఎస్సీ ఎస్టీ రిజ్వేషన్ల వర్గీకరణ సమర్థ నీయమని దీనిపై రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం కల్పిస్తూ సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేయడాన్ని స్వాగతిస్తున్నట్లు మాదిగ శక్తి వ్యవస్థాపక అధ్యక్షులు బొంకూరి సురేందర్ సన్నీ తెలిపారు 30 సంవత్సరాల మాదిగ మాదిగ ఉప కులాల నిరీక్షణ ఫలించిందని హర్షం వ్యక్తం చేశారు తెలంగాణ రాష్ట్రంలో నేటి జనాభా దామాషా ప్రకారం విద్య ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లను అమలు చేయవలసిన బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఉందన్నారు వర్గీకరణ పోరులో అసువులు బాసిన మాదిగ అమరవీరుల త్యాగం మరువ లేనిదని కొనియాడారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభలో వర్గీకరణకు అనుకూలంగా మోత్కుపల్లి నర్సింహులు చేసిన సాహసం ఎంతో గొప్పదని అన్నారు సామాజిక విద్య ఉద్యోగ ఆర్థిక రాజకీయ రంగాలలో మాదిగలు మాదిగ ఉప కులాలకు జరుగుతున్న అన్యాయాలకు ఎస్సీ వర్గీకరణ ఒక్కటే సాధ్యమని గుర్తెరిగి గత 30 సంవత్సరాలుగా సుదీర్ఘంగా జరిగిన వర్గీకరణ ఉద్యమానికి సుప్రీం తీర్పుతో ఊరట లభించిందని పేర్కొన్నారు సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పు మాదిగ మాదిగ ఉపకులాల ఆత్మ గౌరవాన్ని పెంచిందని ఎన్నో సంవత్సరాలుగా విద్య ఉద్యోగ రంగాల్లో వెనుకబడి పోతున్న మాదిగ మాదిగ ఉప కులాల అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడానికి ఈ తీర్పు దోహద పడుతుందని ఆనందం వ్యక్తం చేశారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వార్షికోత్సవాలు



**కాల్వ శ్రీరాంపూర్,పెద్దపల్లి జిల్లా, ఆగస్టు 1 అక్షరం న్యూస్:** మండలంలోని 1 వ అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ హాజీరా మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు ముర్రపాలు తాగించడం వల్ల కలిగే లాభాలను తెలియజేశారు. బిడ్డకు రోగనిరోధక శక్తిని పెంపొందించడమే కాకుండా అనారోగ్యాల నుండి కాపాడతాయన్నారు. తల్లిపాలు తల్లి బిడ్డల మధ్య అనురాగాన్ని పెంపొందిస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ హాజీరా, గర్భిణీలు,బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.